సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**ఏప్రిల్ 26, 2019**

# ఆర్‌బీఐ మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ లో ₹ 20 బ్యాంకు నోట్ ను విడుదల చేసింది

భారతీయ రిజర్వు బ్యాంకు మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ లో శ్రీ శక్తికాంత్ దాస్, గవర్నర్, భారతీయ రిజర్వు బ్యాంకు సంతకం తోకూడిన ₹ 20 విలువ (డినామినేషన్) గల బ్యాంకు నోట్లను త్వరలో జారీ చేయనుంది. కొత్త డినామినేషన్ నోట్ల పృష్ఠ భాగం (రివర్స్-వెనుక వెపు) లో ఎల్లోరా గుహల మూలాంశ ముద్రణ దేశ సాంస్కృతిక వారసత్వాన్ని తలపిస్తుంది. నోటు ప్రధానంగా ఆకుపచ్చటి పసుపు రంగు లో ఉంటుంది. ఈ నోటుకు రెండు వెపులా అంటే ముందు మరియు వెనుకభాగాలలో ఈ రంగుతో సమగ్రంగా కలిసిపోయి ఇతర డిజెన్లు, జ్యామేట్రిక్ ప్యాట్రన్లు (రేఖలు) ఉంటాయి.

మునుపటి సిరీస్‌లో రిజర్వు బ్యాంకు జారీ చేసిన అన్ని ₹ 20/- నోట్లు చట్టబద్ధంగా చెలామణిలో కొనసాగుతాయి.

మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ లో ₹ 20 బ్యాంకు నోటు నమూనా మరియు ముఖ్యాంశాలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

**i) నమూనా ముఖ భాగము (ముందు వెపు)**




**వెనుక వెపు (వెనుకవెపు)**




### ii) ముఖ్య లక్షణాలు

ముఖభాగం (ముందు వెపు)

1. పారదర్శక పట్టీక లో మూల్యవర్గపు అంకె 20
2. దేవనాగరి లిపి లోమూల్యవర్గపు అంకె 20
3. నోటు మధ్యలో మహాత్మాగాంధీ యొక్క చిత్రం
4. సూక్ష్మ (మెక్రో) లెటర్స్ 'RBI', 'भारत ', 'INDIA' మరియు '20' .
5. 'भारत' మరియు 'RBI' తో సెక్యూరిటీ థ్రెడ్
6. గ్యారెంటీ నిబంధన, వాగ్దాన నిబంధనతో గవర్నర్ సంతకం, మహాత్మాగాంధీ చిత్రం కు కుడి వెపున ఆర్‌బీఐ చిహ్నం
7. కుడి వెపున అశోక స్తంభం చిహ్నం
8. మహాత్మాగాంధీ చిత్రం మరియు ఎలక్ట్రోటైప్ (20) వాటర్ మార్క్స
9. పెన ఎడమ వెపున మరియు కింద కుడి వెపున, చిన్న ఆకారం గల అంకెలనుంచి పెద్ద ఆకారానికి పెరిగే అంకెల వరుస

### వెనుక భాగం (వెనుక వెపు)

10. ఎడం వెపున నోట్ ని ముద్రించిన సంవత్సరం
11. స్లోగన్ తో సహా స్వచ్ఛ భారత్ లోగో
12. భాషల పట్టీక
13. ఎల్లోరా గుహల చిత్రం
14. దేవనాగరి లిపిలో మూల్యవర్గపు అంకె 20.

బ్యాంకు నోట్ పరిమాణం 63 mm x 129 mm గా ఉంటుంది.

**యోగేష్ దయాళ్**
**చీఫ్ జనరల్ మేనేజర్**

**పత్రికా ప్రకటన: 2018-2019/2555**